యేంకౌల్ల సీతారామ శతకము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1919.

శ్రీమత్సప్తకోటిమహామంత్రమాలాదినియమత్రయ
భాసురోదరమగుటచే నతిపవిత్రమైనయీ

ముక్కొల్లుసీతారామశతకము.

గోదావరిజిల్లా పెద్దాపురము తాలూకా కిర్లంపూడి
గ్రామ నివాసుండును శ్రీసీతారామపాదదాసుండు నగు
ముత్య సూర్యనారాయణమూర్తి శర్మచే
రచియింపఁబడి,

ముక్కొల్లుగ్రామణియు, ననేకజన్మాంతరానంతసుకృత
పరిపాకవిశేషాబాల్యసంప్రాప్త శ్రీపద్మనాభపాదపద్మ
సంభవనిరుపమానసద్భక్తిమహైశ్వర్యసంపన్నుండున
గు బస్వా అప్పారావుదాసు
ధనసహాయముచేత

కాకినాడ,
శ్రీసుజనరంజనీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపఁబడెను.

1913.

శ్రీ

ముక్కొల్లు సీతారామశతకము.

—* పీఠిక. *—

శా. శ్రీమద్విష్టపముఖ్యసాధనధన ♦ శ్రీరూపభాస్వద్రమా
రామాకోమలహస్తపద్మపరిచ ♦ ర్యానిత్యసంపత్తియై
ఆమోదాతిపవిత్రతాకరణగం ♦ గాచ్ఛాపగోత్పత్తియై
శ్రీమించుఙ్భువనాధినాథుఁడగుల ♦ క్ష్మీనాథుపాదంబిలన్.

క. సకలాధారంబగు త
త్ప్రకటపదంబునఁ గలిగిరి ♦ తల్లివలెనసే
వకకృత్యసౌఖ్యదతచే
సకలాధారులగుశూద్ర ♦ సంతతివారల్.

సీ. బ్రాహ్మణుల్ సుఖముగా ♦ బ్రహ్మవిద్యగడింప
బంటునాయంబుగా ♦ వలసియుండెఁ
ప్రభువులుచక్కఁగాఁ ♦ బరిపాలనముసేయ
బంటుసాయంబుగా ♦ వలసియుండెఁ
గోమటులేకృషిం ♦ గుదురుగానొనరింప
బంటుసాయంబుగా ♦ వలసియుండెఁ
గాఁపులెవ్వరినైనఁ ♦ గాపాడఁదలఁచిన
బంటుసాయంబుగా ♦ వలసియుండె

గీ. బంటులేకున్నసృష్టికి ♦ భంగమబ్బు
నని విమర్శించి శ్రీహరి ♦ యఖిలరక్ష
దనదిణంబుఁగూటఁదనపా ♦ దంబుసందుఁ

గాఁపువారినిబుట్టించెఁ ♦ గాఁపుజరుగ. 3

క. వారలలోపల బస్తా
వారనుగృహనామమొప్పు ♦ వారలువిస్తరా
వారితశౌర్యోన్నతులుప
కారవర్తులొప్పిరిలను ♦ ఘనతరకీర్తిన్. 4

గీ. వారిలో మల్లుదొరయను ♦ బాహుబలుఁడు
పుడమిఁ గొంతంగియనువస ♦ పురముగుస్థి
కారుఁడై యేలిబహుదివ్య ♦ గతులఁదనయ
శంబుదిక్కులనింపెశా ♦ శ్వతముగాను. 5

సీ. ఊఁచిపుచ్చుకొనిన ♦ నొకలెంపకాయ చొ
ప్పున నెన్నిటినొపెద్ద ♦ పులులఁజంపె
నేనుఁగుతొండంబు ♦ నెడమచేతనునొక్క
యదిసోలి గీఁపెట్టు ♦ నట్లుసేసెఁ
బదిపుట్లబరువైన ♦ బండశిలలనొక్క
గ్రుద్దుచేతనెపిండి ♦ గుండఁజేసె
లావైనచెట్లను ♦ లావొప్పఁదలవట్టి
వేర్లతోరానూడఁ ♦ బెఱికిచెవై

గీ. వనమృగతతులసందిటం ♦ బట్టినొక్క
మదమడఁచెనౌరౌర! మ ♦ ల్లుదొరపేరు
సార్థకంబౌటనీఘనుఁ ♦ డప్పుడుకలి
కాలభీమసేనుఁడనుపే ♦ గడ్తనందె. 6

గీ. విండ్లునమ్ములీఁటెయుఁ దాల్చి ♦ విసుగులేక
యడవిదిరుగుచుదుష్టమృ ♦ గాళిఁజంపు

చుంటనచ్చటంగాఁపురం ♦ బుండువారి
కితనిచేసౌఖ్యజీవన ♦ మెపుడుఁగల్గె. 7

గీ. ఇతఁడు త్రివ్వింపనాటింప ♦ నితనిపేర
నసఁగుచెఱువులుందోఁటలు ♦ నిపుడుఁగూడ
నున్నవావనపురమందు ♦ నుర్వియందు
సప్తసంతానములునుశా ♦ శ్వతములెగద? 8

గీ. ప్రభువుతోఁబురవ్యవహార ♦ పక్షమునవి
వాదపడిసుభద్రమ్మయన్ ♦ భార్యతోను
వెంకయయను కొడుకుతోను ♦ వెడలివచ్చి
మునసబైయుండె ముక్కొల్లు ♦ పురినతండు. 9

కం. వేంకయ ఘనతరదేహ బ
లాంకయుతాజానుబాహు ♦ వైధనివై ని
శ్శంకయశుండయి కనెసుతు
వేంకటరాయనిమహిసుర ♦ విభునూకమకున్. 10

సీ. సప్తసంతానవాం ♦ ఛాపరుండై తోఁట
లెన్నియోవేడ్కవే ♦ యించినాఁడు
దేవభూదేవభ ♦ క్తిప్రధానుఁడయిబ్రా
హ్మణకార్యములుదీర్చి ♦ యలరినాఁడు
నిస్తులపుణ్యుఁడై ♦ నిరుపేదలనుదన
పుత్రులరీతిగాఁ ♦ బ్రోచినాఁడు
శౌర్యధైర్యస్థైర్య ♦ కార్యధురీణతా
వినయాదిసుగుణుఁడై ♦ వెలసినాఁడు

గీ. బహుళధనపశుభాగ్యుఁడై ♦ పరఁగినాఁడు
ఘనధరాకృషితంత్రుఁడై ♦ తనరినాఁడు
బలయుతాజానుబాహువై ♦ వఱలినాఁడు
పరులువేంకటరాయని ♦ వంటివారె? 11

క. ఆవేంకటరాయనికతి
పావనపుల్లాంబికకును ♦ భవ్యయశుండై
పావనజీవనుఁడై దీ
నావనుఁడగుపద్మనాభుఁ ♦ డాత్మజుఁడయ్యెన్. 12

సీ. ప్రతివత్సరమువచ్చు ♦ పండితశ్రేష్ఠుల
కెన్నొవార్షికముల ♦ నిచ్చినాఁడు
కవులచేఁ గబ్బముల్ ♦ ఘనముదంబునవిని
హెచ్చుసంభావన ♦ లిచ్చినాఁడు
తన్నాశ్రయించునం ♦ దఱినొక్కరీతిగా
బహువిధంబులఁ దృప్తి ♦ పఱచినాఁడు
బీదసాదలజాలి ♦ నాదరించుటయందె
జీవనంబుగడవఁ ♦ జేసినాఁడు

గీ. తనకుటుంబమునకులోటు ♦ దగులకుండ
నడుగువారలకెల్ల లే ♦ దనకసొమ్ము
దారవోసినాఁడౌరౌర! ♦ దాతృవరుఁడ
నంగనిలనుబన్నాపద్మ ♦ నాభుఁడెగద? 13

ఆ. భూములనుగడించి ♦ పూర్ణంబుగాఁజేతి
కెముకలేకసొమ్ము ♦ లిచ్చినాఁడు

తెచ్చునట్టివాఁడె ♦ యిచ్చువాఁడన్నచో
భూములున్ననిచ్చు ♦ బుద్ధియున్నె? 14

గీ. కవివరాత్మవిహారుఁడై, ♦ ఘనరుచియయి
యాదిలక్ష్మీప్రియుఁడయి బు ♦ ధాళినేలి
తనరుపద్మనాభునిమదిఁ ♦ దలఁపఁ దృప్తి
దీరనాశ్రితవాంఛ సి ♦ ద్ధింపకున్నె? 15

క. ధనమునుబహుపశుసేవక
ధనముఁ గలిగినందుకుఁ దగఁ ♦ దాఁదినిపరులం
దనివినిబొందించి మహా
ఘనరాజనఁగాలమెల్లఁ ♦ గడుపుచునుండెన్. 16

క. అప్పారావారగభీ
రాప్పతిధనదేంద్రవైభ ♦ వాఢ్యనిపుత్రుం
డప్పారావారయఁగా
నప్పారావారజయశుఁ ♦ డై యొప్పారెన్. 17

సీ. హరిపదాంబుజభక్తి ♦ నాచరించునపుడు
ప్రహ్లాదఘనుని జ్ఞా ♦ పకము సేయు
బ్రాహ్మణుసేవించు ♦ పనిఁబూనినప్పుడు
శ్రీకృష్ణమూర్తి స్ఫు ♦ రింపఁ జేయు
నాశ్రితరక్షణం ♦ బాచరించునపుడు
శ్రీ శిబిరాజు స్మ ♦ రింపఁ జేయు
యుక్తపరివర్తన ♦ మూనెడునప్పుడు
ధన్యుఁడౌ విదురుని ♦ దలఁపఁ జేయు

గీ. శౌర్యమునఁ బగదీరుచు ♦ సమయమందు
సైంధవాంతకుఁ దోఁపించు ♦ సరగనహహ
యేమియందునప్పారావ ♦ హీనచరిత
వయసుచిన్నదైనను బుద్ధి ♦ పరమవృద్ధు. 18

సీ. బ్రాహ్మణులంగన్న ♦ భక్తితో మ్రొక్కక
యపహాస్యవచనంబు ♦ లాడువారు
మీసాలుదువ్వుచు ♦ మిడిగ్రుడ్డుద్రిప్పుచు
ననయంబు మేము మే ♦ మనెడివారు
బ్రాహ్మణమాన్యముల్ ♦ బహువిధంబులఁ బాడు
సేయుచు బాధలు ♦ సేయువారుఁ
గానికూటికొఱకుఁ ♦ గడున బద్ధములాడు
చతినీచవృత్తితో ♦ బ్రతుకువారు

గీ. నొరులకొంపగూలిచిలాభ ♦ మొందఁగోరి
యున్నదానినిబోఁగొట్టు ♦ కొన్నవారు
ఘనతరుఁడగు నప్పారావు ♦ గాలిసోఁకి
నంతవట్టునుగనిపింప ♦ దింతనిజము. 19

గీ. వినయమెంతయోగలదన్నఁ ♦ బెఱగుణములఁ
గూర్చివేరెపలుకనేల ? ♦ క్రూరమైన
కలియుగంబులో బాల్యమం ♦ దలఘుపుణ్య
బుద్ధినెవ్వరప్పారావుఁ ♦ బోలఁగలరు ? 20

వ. ఏతాదృశగుణగణవిశిష్టుండగు నప్పారావునేగాక మఱి
యు నయ్యాదిలక్ష్మియందు దొరయ్య వేంకటప్పారావను
పుత్రిలను పుల్లయ్యమ్మ సుబ్బయ్యమ్మ వెంకయ్యమ్మ.

సూరయ్యమ్మలను కూఁతులను, ద్వితీయభార్యయగు కా
మమ్మయందాదిలక్ష్మీ నారాయణరావను సుతునింగాంచి
యనంతభోగసుస్థిరభాగ్యసంపన్నుండై విలసిల్లునప్పుడన్నా
భుండొక్కనాఁడు ముక్త్యాల్లు పురమందలి తనయింటవిద్వ
న్మిత్రులితో గోష్ఠినొనర్చుచుఁ గార్యాంతరంబున నచ్చ
టికివచ్చిన నన్నుంజూచి సవినయుఁడై మన్నించి పరిసంగ
వశంబున నిట్లనియె. 21

సీ. వేదశాస్త్రాది ప ♦ విత్రవిద్యలకెల్లఁ
బుట్టింటిపెద్దలు ♦ ముత్యవారు
సాహిత్యగీతాది ♦ సరసవిద్యలకెల్లఁ
బుట్టింటిపెద్దలు ♦ ముత్యవారు
సత్యతపోముఖ్య ♦ సద్ధర్మములకెల్లఁ
బుట్టింటిపెద్దలు ♦ ముత్యవారు
శమదమశాంతాది ♦ సద్గుణంబులకెల్లఁ
బుట్టింటిపెద్దలు ♦ ముత్యవారు

గీ. నిఖలబృందారకకిరీట ♦ నీలరత్న
బంభరపరిభాభాసిత ♦ పాదపంక
జాచ్యుతాహ్వయానిశచింత ♦ నామృతరస
పూర్ణపానాత్తహర్షులు ♦ ముత్యవారు. 22

క. నీతండ్రియు నీయన్నయు
జ్యోతిషవేదాఢ్యులీవు ♦ సూక్ష్మమతిఁ గళా
వ్రాతము గడించినబహు
శ్రోత్రవునీకెవరుసాటి? ♦ సూరకవీంద్రా. 23

గీ. గురువునొద్దను జదువక ♦ యొరులతోడు
లేక పదునెనిమిదేండ్ల ♦ లేతయీడు
నాఁడెనవరసవితారచ ♦ నాచణతను
దనరునిముఁ జూచి మతినేర్పు ♦ కొనఁగవలదె? 24

మ. భవదాఖ్యేశ్వర, బుద్ధిమంత్రి, జనవి
ద్వద్గేయశయ్యా సుహృ
చ్ఛివదార్థాధికకోశ, పావనపద
శ్రీరాష్ట్రి దుర్మార్గ దు
ష్కవిరాడ్దుర్గమ వాక్సుదుర్గ, సుకళా
సైన్యాళిసప్తాంగస
త్కవితారాజ్యరమాభిషేక గరిమన్
ధన్యుండవైతోయనా. 25

క. మాయూరిపేరు, మాపురిఁ
బాయని సీతేశుపేరుఁ ♦ బ్రతిపద్యమునం
బాయకభాసిలురీతిం
జేయుము నవరుచియగునొక ♦ చిన్నిశతకమున్. 26

గీ. దానమాయూరివారెల్ల ♦ ధన్యులగుదు
రనుచుఁ గోరఁగ శ్రీరాము ♦ నభినుతించు
పనినిగల్పనఁ జేసిన ♦ పద్మనాభ
పాదభవభక్తిధనువాంఛ ♦ భక్తిఁ బూని. 27

క. పదిరెండవదాదిగనెనుఁ
బదిమైదవదితుదగఁ బ్రీతి ♦ పద్యాద్యాంఘ్రిం

బాదలెడు షూఁడవవర్ణము
గుదురుగబంధత్రియంబు ♦ గూర్చితిదీనన్. 28

క. కడదాఁకనియమయుతమై
యడరెడిదీనఁగవితాగు ♦ ణాదులువెదకం
దొడరకనాశ్రిమమేదో
కదుదయఁగనవేఁడుచుంటి ♦ ఘనకవులారా. 29

క. పురుషశ్రేష్ఠులచరితము
ధరణింబ్రజకెల్లమార్గ ♦ దర్శకమగుటన్
సరసముగనిజముఁ బల్కితి
గురులఘుమతిసన్నుదూఱ ♦ కుఁడు! కవులారా. 30

—* ఇదిపీఠిక. *—

శ్రీ

ముక్త్యాల్లుసీతారామశతకము.

—* ఇష్టదేవతాస్తవము. *—

శ్లో. శ్రీసీతారాఘవసారసారయశసం
శ్రీయఃప్రదానవ్రతం
సీతారాతిమదం, మదంచితమనో
భీష్టాళిసంధాయకం
శ్రీసీతాదిపతిస్తుతిస్థితిగుణం
కృష్ణాంబుదశ్యామలం
సీతారామమహం మహాంతమనిశం
ముక్త్యాల్లువాసంభజే.

—* ఆహ్వానాష్టకము. *—

క. శ్రీమానితసుగుణలతా
రామా! భీమారిగణవి ♦ రామా! శ్రీమ
న్నామా! భీమాదిబుధ
క్షేమా! ముక్త్యాల్లుధామ! సీతారామా, 1

క. రాకాశశిపరిపాక
శ్లోకా! హృతసూర్యసూను ♦ శోకా! లోకా
నీకాస్తోకావనసు

చ్ఛేకా! ముక్కొల్లుధామ! సీతారామా, 2

క. శ్రీతాపసనుతసుగుణ
వ్రాతా! వితతాఘమేఘ ♦ వాతా! సీతా
నేతా! సుఖ వ్రాతా! రిపు
జేతా! ముక్కొల్లుధామ! సీతారామా. 3

క. శ్రీదా! జితతతదురితవి
షాదా! పాదాశ్రిత ప్రి ♦ సాదా! వేదా
మోదా! సంభవపాశ
చ్ఛేదా! ముక్కొల్లుధామ! సీతారామా. 4

క. నానామానిశ్రేయో
దానా! దీనాశ్యవసని ♦ దానా! స్వీయ
ధ్యానాధీనస్థానా
సీనా! ముక్కొల్లుధామ! సీతారామా. 5

క. హేలాజితపలలాశన
మాలా! లీలాధృతవస ♦ మాలా! శీలా
లోలాక్షీలోలా! స
చ్ఛీలా! ముక్కొల్లుధామ! సీతారామా. 6

క. పూషాన్వయరాజశిరో
భూషా! నిర్దోషదాస ♦ పోషా! భాషా
యోషాపతినుతచరితవి
శేషా! ముక్కొల్లుధామ! సీతారామా. 7

క. మోక్షాపేక్షామానవ
వృక్షా! కరుణాలవాల ♦ వీక్షా! దేవా

ధృత్యా! రక్షోమండల
శిక్షా! ముక్కొల్లుధామ! సీతారామా. 8

—*ప్రవణస్తవము.*—

క. జలజజహరిహరులనఁగా
నలరెడినీప్రణవరూప ♦ మనయముమదిలోఁ
దలఁచెదభక్తిశ్రద్ధలు
చెలఁగఁగ ముక్కొల్లుధామ! సీతారామా. 9

—* భక్తస్తవము. *—

క. వరవాక్యశ్రీనీకిడి
పరఁగిన శ్రీపరమభాగ ♦ వతశేఖరు బ
మ్మెరపోతనఁదలఁచెద సు
స్థిరమతి ముక్కొల్లుధామ! సీతారామా. 10

—* కవిస్తవము *—

క. నన్నయముఖ్యులఁ జిత్తము
నన్నయముగనెంచినీదు ♦ నామాంకితమౌ
చిన్నిశతకమురచించెదఁ
జెన్నుగ ముక్కొల్లు— 11

—* రామాయణకథాసంగ్రహపూర్వకస్తవము. *—

క. నిరతముబుధులంగావద
శరథాధిపగేహమందు ♦ జన్మించిన నీ
చరణస్మరణము సేసెద
స్థిరమతి ముక్త్యాల్లు— 12

క. ధీమత్సమితినుతింపఁగఁ
బ్రేమంగౌసల్యముద్దు ♦ వెట్టఁగ నడుగుల్
భూమిం బెట్టునినుఁ దలఁతు
శ్రీమన్ముక్త్యాల్లు— 13

క. సరవినిగజ్జెలు మ్రోయఁగ
వరముఖమునఁ జెమటవుట్ట ♦ బలుకోరిక బా
లురతోనాడునినుఁ దలఁతు
స్థిరమతిముక్త్యాల్లు— 14

క. శ్రీచతురవసిష్ఠునికడ
గోఁచినిధరియించి చదువు ♦ కొనియెడినిన్నున్
మేచకగాత్రుందలఁతున్
శ్రీచిరముక్త్యాల్లుధామ! సీతారామా. 15

క. శ్రీసర్వనేతవయ్యుం
దాసునివలెమౌనివెంటఁ ♦ దండ్రియనుజ్ఞన్
భాసురగతిఁ జనునీనుతిఁ
జేసెదముక్త్యాల్లు— 16

క. బలు రేఁదిమ్మరిఁ దాటకఁ
జెలువయనకకౌశికాజ్ఞఁ ♦ జెండాడిననిన్

దలఁచెదనానందంబునఁ
జెలఁగుచు ముకుందుల్లు— 17

క. కననిఖిలాధారుఁడవ
య్యును విశ్వామిత్రువల్ల ♦ నురుమంత్రంబుల్
గొనునిన్నుఁ దలంతునుమిం
చినమతి ముకుందుల్లు— 18

క. వినయంబులేనిమారీ
చు నాసుబాహుఁ జనఁజేసి ♦ శుభమునియాగం
బునడిపిననినుఁ దలఁతుమిం
చినమతి ముకుందుల్లు— 19

క. తనభర్తశాపమహిమను
వనమునశిలయైనదానిఁ ♦ బరిశుద్ధనుజే
సిననిను ధ్యానింతును మిం
చినమతి ముకుందుల్లు— 20

క. శ్రీభర్గోరుధనువణఁచి
యాభూసుతఁ బెండ్లియాడి ♦ యలరెడినీభ
వ్యాభిధఁ దలఁ తుంజాప
శ్రీభుజ ! ముకుందుల్లు— 21

క. క్షితిదేవుండగురాముని
తతగర్వమణఁచి భయపడు ♦ తండ్రినిమోదా
న్వితుఁజేసిననినుఁ దలఁతుం
జితారి ! ముకుందుల్లు— 22

క. మునివయివనమునకునుజని
“జనకాజ్ఞను మీఱఁదగదు ♦ జనులకు” ననునీ
తివిలిపిననినుఁ దలఁతుమిం
చినమతి ముక్కొల్లు— 23

క. ఆలస్యములేకుండం
గాలోచితకృత్యుఁడవయి ♦ కాననసీమన్
లీలఁదిరుగునినుఁ దలఁతు సు
శీలా! ముక్కొ— 24

క. ఘనధీరుఁడవయ్యును ద
న్మునులవలననీతివాక్య ♦ ములుగడుభక్తిన్
వినునిన్నుఁ దలంతునుమిం
చినమతి ముక్కొ— 25

క. గరిమవిరాధాదుల సం
హరించి శూర్పణఖసిగ్గు ♦ నందించితగన్
సురనుతిగనునినుఁదలఁతున్
స్థిరమతి ముక్కొ— 26

క. దేవాహితఖరదూషణ
జీవంబులణఁచిమునులకు ♦ క్షేమంబిడునిన్
సేవింతునెపుడురక్షిత
సేవక! ముక్కొ— 27

క. వనధిశయన! లేడిఁదునుమఁ
జనిసతిఁ గోల్పడివగచియు ♦ శబరికిమోక్షం
బునిడిననిన్నుఁ దలఁతు మిం
చినమతిముక్కొ— 28

౯. వరయోషశబరిచెప్పఁగ
సురుచిరగతివాలిఁ గూల్చి ♦ సుగ్రీవుగుణా
కరుఁగాచిననినుఁదలఁతుఁ
స్థిరమతి ముకొ్క— 29

౧౦. ఘనయోగ్యునిహనుమంతుని
వనధిఁగడచిసీతఁ జూచి ♦ వచ్చినభటుఁడీ
వనఁజేయునినుఁదలఁతుమిం
చినమతి ముకొ్కల్లు— 30

౧౧. సుమనః పరురావణుని దు
నుమసుమనఃకపులతోఁ జ ♦ నునినుఁదలఁతు శౌ
ర్యమిహిరకరహ్రాతరక్ష
సిమిరా! ముకొ్కల్లు— 31

౧౨. దేవ! ప్రథమాపరాధిని
జీవనధినిజీవనధినిఁ ♦ జేసిననిన్నుఁ
సేవింతునెపుడురక్షిత
సేవక! ముకొ్కల్లు— 32

౧౩. సువచోగుణునివిభీషణు
శివమతిఁ బొగడఁగనెరాజుఁ ♦ జేసినదొరని
న్నవిరతముఁ స్మరియింతుఁ
శివనుత! ముకొ్క— 33

౧౪. మనఁదగరుదుష్టులంచుం
దనుజచయముసంహరించి ♦ ధరణీసుతఁగై
కొనిననినుందలఁతునుమిం
చినమతి ముకొ్క— 34

క. వినయాత్తకీర్తులగునిన
తనయాదులతోన యోధ్యఁ ♦ దగుసభఁబ్రభనొం
దిననిన్నుఁదలంతునుమిం
చినమతిముక్కొ— 35

—* ఉత్తరరామకథాసంగ్రహపూర్వకస్తవము. *—

క. తిరముగవానులురావణు
వరలాభాదులునుడివిస్త ♦ వంబులుసేయం
గరమొప్పెడినినుఁదలఁతుఁ
స్థిరమతిముక్కొ— 36

క. శ్రీనిత్యగుణమునుల స్వ
స్థానంబులకనిపిసభను ♦ దనరిననిన్నుఁ
ధ్యానింతునుభక్తమనో
సీనా! ముక్కొ— 37

క. ఘనసూనృతుహనుమంతుని
దినకరనిభుఁగౌఁగిలించి ♦ దీర్ఘాయువుతో
మనుమనునినుఁదలఁతునుమిం
చినమతి ముక్కొ— 38

క. వానరతతినివిభీషణుఁ
గానుకలిడిపంపువేళఁ ♦ గరుణంగొనునిఁ
ధ్యానింతునుభక్తమనో
సీనా! ముక్కొ— 39

క. డోలికనూఁగువసుమతీ
బాలికఁగనువేడ్కనామె ♦ పాలికరుగుని

న్నెలికయనుచేచాలు సు
శీలా! ముక్తా— 40

క. సరవినిసకలజనులుఁగ
ష్టరహితులై నిన్నుఁబోలి ♦ సౌఖ్యములొందన్
ధరనేలిననినుఁదలఁతున్
స్థిరమతి ముక్తా— 41

క. ఘనకృపగర్భిణియగు సీ
తనుగోరికలడుగునీయు ♦ దారప్రీతిన్
మనమునఁదలఁతుంగదు హె
చ్చినరతి ముక్తా— 42

క. నరతతినిందన్ మానుప
వరవర్ణినియైనసీత ♦ వనికిఁబనుపునీ
చరణస్మరణముసేసెద
స్థిరమతి ముక్తా— 43

క. ఘనశమదములక్ష్మణు సీ
పనుపునసీతవనిడించి ♦ వచ్చినఘనుమ
న్ననఁజేయునినుఁదలఁతుమిం
చినమతి ముక్తా— 44

క. వరతరవాల్మీక్యాశ్రమ
ధరాజములకడసహాజము ♦ దమునమెలఁగు శ్రీ
ధరసుతమాకిడునిరతము
సిరులన్ ము— 45

క. కడకందమ్ములుచింతను
విడువంగనుబూర్వరాజ ♦ వృత్తాంతంబుల్
నుడువునినుఁదలఁతుఁగావుము
చెడునను ము— 46

క. మునిపతులయతులనుతులను
గొనిలవణునిరాజ్యలక్ష్మిఁ ♦ గొనశత్రుఘ్నుఁ
బనిచిననిన్నుఁ దలఁతుమిం
చినమతి ము— 47

క. శ్రీకంఠప్రియులవణుని
దాఁకంజనురాజుఁగన్నుఁ ♦ దనయోదయసీ
తాకుశలమువినినముదము
సేకుఱు ము— 48

క. భువనముమెచ్చభవద్ధయ
సవనమువేళఁగుశలవులు ♦ సభఁబాడిననీ
ప్రవిమలచరిత్రమాకిడు
శివములు ము— 49

క. ఘనయోషలకడజన్మిం
పనుబుట్టినయచటికేగు ♦ వసుధాసుతని
ల్చునెపుడుమాయింటనుమిం
చినదయ ము— 50

క. శ్రీభాగ్యంబిడునదియై
శోభిలుసరయువునమునిఁగి ♦ సుఖముంటివిగా
•దే? భక్తగృహములధను
శ్రీభుజ ! ము— 51

—* ఇష్టానుసారస్తవము. *—

క. కోరికలొందంగాఁ దెలి
వారఁగొలిచి వేసటిలిన ♦ వారితభక్తిం
గూరిమిఁ బ్రోవుము ననునిను
జేరితి ము— 52

క. వందనమిడినరుఁడుదశ
స్యందననందన! నతహరి ♦ చందన! యనియెం
చందనయఘమణఁగమురిఁ
జెందఁడె? ము— 53

క. కోరికఁగర్మము సేయుచు
నీరసఁబుట్టందలంతు ♦ రెఱుఁగనిమనుజుల్
వారలునీపదసన్నిధిఁ
జేరరు ముకు— 54

క. పరుచేడెనుగోరుమనను
పరనిందలుసేయునోరు ♦ పరఁగముముదనం
దిరిగెడిఖలుననుగావుము
స్థిరదయ ము— 55

క. వంతలనొందుట సుఖమా
వంతమెఱుఁగ; భక్తులబరు ♦ వంతయుగరుణా
వంతులదనినమ్మినిను భ
జింతును ముకు— 56

క. ఘనపావనతంగలగం
గనుగన్ననినుదలఁచితన ♦ కలుషమువోవం

గనుశుద్ధుఁడుగాఁడటె ? బల్
చెనఁటియు ముకొ్—— 57

క. నినుదలఁపనివిప్రుండై
ననునరకమునొందు ; నినుమ ♦ నముననిలిపి ము
క్తినిగొనుగోహత్యసలుపు
చెనఁటియు ముకొ్—— 58

క. వాసవనుత ! జలజాంఘ్రిభ
వాసవధుని! నీదగుకొలు ♦ వాసవడితి శ్రీ
వాస! వరదయనిడుమునతిఁ
జేసెద ముకొ్—— 59

క. పాపిననుచుఁ జెప్పఁగనే
లా ! పుట్టి పెరుఁగుటచేయు ♦ టన్నియునుమహా
పాపములే ; గుణధనని
ష్పాపా ! ముకొ్—— 60

క. వనజనయన ! నీపాదము
లనుబూజించుచుఁ జరిత్ర ♦ లనువినుఘనులం
గనిసేవింతునుగడుహె
చ్చినరతి ముకొ్—— 61

క. ఘనపూజ్యులుసనకాదులె
కనఁజాలనినీదుపాద ♦ కంజద్వయముం
గనుదురె? కామాంధకులగు
చెనఁటులు ముకొ్—— 62

క. ధృతజలజా ! వైకుంఠపుఁ
బతివైయున్ననినుగొల్చు ♦ వారతిసౌఖ్యా

న్నీతులైభాసిల్లరె? శి
క్షితారి! ముక్తి— 63

క. స్యందనవిభవంబులుఁగడు
నందలములుగల్గిపండి • తాధిపుఁడైనన్
నిందలఁపనివాఁడమృతముఁ
జెందఁడు ముక్తి— 64

క. ధరముఖ్యంబైన "కలౌ
స్మరణాన్ముక్తి" యనుమాట • మదినమ్మితిన
స్థిరమో! స్థిరమో! కావవె!
స్థిరదయ ముక్తి— 65

క. చక్కఁగనీస్మరణంబును
మిక్కిలిమోదమునఁజేసి • మేలొందన్ బల్
చిక్కులసంసారంబునఁ
జిక్కితి ముక్తి— 66

క. ఖలులనుబుధ్యులఁజేసెడి
లలితాఖ్యుఁడ! నాకుమోక్ష • లక్ష్మినిడుమునిన్
దలఁచెదనానందంబునఁ
జెలఁగుచు ముక్తి— 67

క. అరయఁగశ్రీనాథుఁడవై
కరుణానిధివైననిన్నుఁ • గడఁకఁగొలుచునా
నరుఁడునుదూరుండగునే?
సిరులకు ముక్తి— 68

క. సతతంబుఁగోరికలులే
కతిభక్తినిగర్మఫలము • లర్పించెదనీ

కతులితదయఁగావుమునను
జితారి! ముక్కో—— 69

క. పొగడెదనినుభక్తినవా
రిగ " నసవర్గప్రదోహ ♦ రి " యనుపలుకున
మిత్ర; గురుదయఁగావునను బ
క్షిగమన ! ముక్కో—— 70

క. నిరతముఁ "గోటింత్యక్త్వా
హరింభజే " త్రను బుధోక్తి ♦ కనుగుణముగనిఁ
స్మరియింతునుగావుమునను
స్థిరదయ ముక్కో—— 71

క. మదినున్నతిఁగనెఁ గ్రోధము
వదలవురుజలుతనువును ; భ ♦ వన్నుతిసేయం
గుదురదు ; కావుమునను జే
సెదనతి ముక్కో—— 72

క. అందమమరునీలాభ్రము
చందంబునవెలయునిన్ను ♦ జక్కఁగమదిలో
నందలఁచువాఁడుతాపము
నెందునె ? ముక్కో—— 73

క. సుమనోదిష్టమపీవే
నమలవచోధికవనప్రి ♦ యసముఁడ ; సంబం
ధముమిక్కిలిఁ జక్కఁగఁగల
సెమనకు ము—— 74

క.. భవరోగమడంపభవ
చ్ఛివనుతిమందనిమెఱిఁగియు ♦ సేవింపనుదా

ని; వరద ! చూడుమునామతి
శివనుత ! ము—— 75

క. సొంపుగఁ జక్రిముదాలిచి
పెంపొందుచునున్న నిన్ను • బెనుభక్తినిజిం
తింపఁగఁగామాదుల భం
జింపరె? ము—— 76

క. కరముఁ బరహింసఁ జేసెడి
కరములు, దుస్స్థలులకేగు • కాళ్లనుగలనన్
దురితాత్ము నిరక్షించుము
స్థిరదయ ము—— 77

క. ఖలులకథలువిను చెవులును
గలుషపదార్థములఁ గాంచు • కన్నులుఁ గలనన్
ఖలుఁ గావుము ; పూర్ణదయం
జెలఁగుచు ము—— 78

క. చెంద్రావవిందును, దామర
విందునుగనులుగఁ గలనిను • వేఁడెడిపున్నెం
బందినఁదమోవినాశము
సెందరె? ము—— 79

క. ఘనగతులభక్తిదనరా
ర “నదైవం కేశవాత్ప • ర” మ్మనునుడిన
మ్మినసనను రక్షించుము మిం
చినదయ ము—— 80

క. వరవర్ణాశ్రమధర్మా
చరణులుకైవల్యమందఁ • జాలరుయుష్మ

త్స స్మరణపరాఙ్ముఖులగునెడ
సిరదయ ము—— 81

క. ధ్యాయక నీనుతిఁ జేయఁగ
నీయీషణకాంక్ష హెచ్చె ♦ నిదె మొక్కెదన
న్నాయత దయఁ బాలనముం
జేయుము ము—— 82

క. తనయుండు తప్పు సేసిన
జనకుఁడు మతిఁ జెప్పికాచు ♦ సరణిద గజగ
జ్జనకుఁడ! కావుము నను బల్
చెనఁటిని ము—— 83

క. ఎప్పుడుఁ దప్పులొనరుతునో
కప్పుడు నొప్పెఱుఁగఁగావు ♦ మతిదయ నన్నుఁ
దప్పక నాచొప్పొప్పుగఁ
జెప్పితి ము—— 84

క. మునినుత! సర్వము నస్థిర
మనియును నీవే స్థిరుండ ♦ వనియుఁ దెలిసియే
నిను జేరితిఁ గావుము నను
జెనఁటిని ము—— 85

క. ఈయిలఁ జేయు నఘములకుఁ
బ్రాయశ్చిత్తంబు నీదు ♦ భజన మెయంచుఁ
నీయండఁ జేరితి; సుకృతిఁ
జేయుము ము—— 86

క. కనఁగఁగు చేలు నిబ్రోచుట
ఘనదాతవజామిళుదయఁ ♦ గనుటను పతివై

తనరెడినినుదలఁతునుమిం
చినమతి ము— 87

క. తనయులకుఁ బేరులిడిమై
ననునినుదలఁచినముగితిఁగ ♦ నఁగభక్తిఁదలం
చిననీలోఁగలయఁడె? బల్
చెనఁటియు ము— 88

క. ఇలలోనాపహ్లాదా
దులునీనామస్మరణ ర ♦ తులగుటనెకదా
విలసితకీర్తిధనంబులఁ
జెలఁగిరి ము— 89

క. తెలిసియుఁ బాపమెచేయుదుఁ
గలియాజ్ఞనో! పూర్వకర్మ ♦ గతినో! నన్నె
ట్టులయినరక్షింపు! దయం
జెలఁగుచు ము— 90

—* అవతారస్తవము. *—

క. అనిమిషదేహముదాలిచి
యనిమిషరిపుసోముఁదున్మి ♦ యాశ్రుతులబ్రా
సనునకునీయవె? కడుహె
చ్చినదయ ము— 91

క. శరధినిమునుంగుమందర
గిరినెత్తిసురాసురాళిఁ ♦ గృపనుమనుపవే?
వరకూర్మతనువుఁదాలిచి
స్థిరయశ! ము— 92

క. క్రతుకిటివై కనకాక్షుని
దతఖలగుణుసంహరించి ♦ ధరనెత్తి సుర
ప్రతతినిరక్షింపవె? శి
క్షితారి! ము— 93

క. నరసింహమూర్తి వైయా
హిరణ్యకశిపుఁబొరిపుచ్చి ♦ హెచ్చినదయన
ద్వరుఁబ్రహ్లాదునిగావవె? స్థిరగుణ! ము— 94

క. ఘనవామనదేహంబును
గొనిబలికిరసాతలమిడి ♦ గురుకృపనింద్రుఁ
మనిచిననినుదలఁతునుమిం
చినమతి ము— 95

క. పరశూరుఁడవైకునృపా
పరశూరులరూపుమాపి ♦ బ్రాహ్మణులకు భూ
వరతనిడిననినుదలఁతుఁ
స్థిరయశ! ము— 96

క. బలరామకృష్ణులనఁగా
నలరిధరాభారమెల్ల ♦ నణఁచిక్రతులకుఁ
లలితసుఖమీాయవె? దయం
జెలఁగుచు ము— 97

క. ఘనతరమగుబౌద్ధకలికి
తనువులుదాల్చినిజపాద ♦ దాసులనెల్లఁ
మనుచుదువుగాదె? కడుహె
చ్చినదయ ము— 98

—* ఇష్టార్థస్తవము. *—

క. నీయభిధాస్మరణంబన
పాయముగాజరుగనిచ్చి ♦ పాపభవంబుల్
పాయఁగఁజేసినసుసుకృతిఁ
జేయుము ము— 99

క. ఘనముత్యసూర్యనారా
యణమూర్తిని, వెంకయచిన ♦ యాత్మజు, నను, సీ
తనదత్తునిగావుముహె
చ్చినదయ ము— 100

క. భువినీశతకమునెలమిఁ జ
దువువారికిఁగోర్కెలిచ్చి ♦ తులలేనియశం
బువడయఁగఁజేసికావుము
శివనుత ! ముక్కొల్లుధామ ! సీతారామా. 101

క. వరవిశ్వావసుసంవ
త్సరమునవైశాఖశుద్ధ ♦ షష్ఠీబుధవా
సరమునసీకృతిముగిసెను
స్థిరయశ ! ముక్కొల్లుధామ ! సీతారామా. 102

—* గోపురబంధము. *—

క. ముక్తాత్యఘచయ ! సూక్తా
సక్తా ! పఙ్క్తిరథజ ! హర ♦ సఖ ! ఘనసుగుణా
ముక్తిద ! మునివశ ! నుతివా
గ్రిక్తా ! భక్తుఁడిడినశత ♦ కముగైకొనుమా. 103

—* మంగళము. *—

క. మంగళమంగజజనకా
మంగళముదయాలవాల! మంగళమభవా
మంగళము నేలయేలిక
సింగమ! ముక్కొల్లుధామ! సీతారామా. 104

శ్రీ శ్రీ శ్రీ.

—* ప్రకటనము. *—

గీ. కొన్నికారణంబులచేతఁ ♦ గొన్నినాళ్ళ
దాఁకఁబ్రచురించుటకువీలు ♦ గాకిదినిలు
వఁగవిరోధికృద్వత్సర ♦ ఫాల్గునాది
పక్షమందలిమూఁడవ ♦ వాసరమునఁ. 1

గీ. ఏఁబదేఁడులకాలము ♦ హీనకీర్తిఁ
గడపిపద్మనాభునిభక్తి ♦ ఘనఫలమిడఁ
బద్మనాభుఁడు పద్మనా ♦ భనిజతేజ
మందుఁగలయంగనేగెనీ ♦ యవనివిడిచి. 2

క. అప్పావనునగ్రసుతుం
డప్పారావిదివినిముద ♦ మందుచుననుదా
నొప్పుగమన్నించియశము
చొప్పడఁబ్రకటింపఁజేసె ♦ శుభమతిదీనిన్. 3

గీ. ఇట్లువిద్యాభివృద్ధియు ♦ నిద్ధశుభము
గోరినట్టియప్పారావు ♦ శ్రీరమేశుఁ
డాయురారోగ్యపుత్రపౌ ♦ త్రాభివృద్ధు
లిచ్చికరుణతోనెప్పుడు ♦ నేలుఁగాత. 4

క. నీయంఘ్రిపద్మసేవన
మాయతముగుభక్తిఁజేయు ♦ నప్పారావుం
బాయనిప్రేమంబాలనఁ
జేయుము ముక్కొల్లుధామ! సీతారామా. 5

శ్రీ శ్రీ శ్రీ.